ChimataMusic.com

# సందెపొద్దులకాడ సంపంగి నవ్వింది..

**చిత్రం: అభిలాష (1983)**

**పాడినవారు: S P బాలు, S జానకి**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

అతడు: సందెపొద్దులకాడ సంపంగి నవ్వింది..

అందెగత్తెను చూడ జాబిల్లి వచ్చింది..

మబ్బు పట్టే కళ్ళు, తబ్బిబ్బులయ్యే ఒళ్ళు..

ఎవ్వరికిస్తుందో?? ఏమవుతుందో??

ఎవ్వరికిస్తుందో?? ఏమవుతుందో??

ఆమె: సందెపొద్దులకాడ సంపంగి నవ్వింది..

అందగాడికి తోడు చలిగాలి రమ్మంది..

ఎల్లువయ్యే ఈడు.. ఏడెక్కిపోయే వాడు..

ఎన్నడు వస్తాడో?? ఏమిస్తాడో??

ఎన్నడు వస్తాడో?? ఏమిస్తాడో??

## చరణం 1:

ఆమె: కొండాకోన జలకాలాడే వేళ.. కొమ్మారెమ్మా చీర కట్టేవేళ..

అతడు: పిందె పండై చిలక కొట్టేవేళ.. పిల్లపాప నిదరే పోయేవేళ..

ఆమె: కలలో కౌగిలే కన్నులు దాటాలా..

అతడు: ఎదలే పొదరిళ్ళై వాకిలి తీయాలా..

ఎదటే తుమ్మెద పట పువ్వుల బాట వెయ్యాలా!!

అతడు: సందెపొద్దులకాడ సంపంగి నవ్వింది..

అందెగత్తెను చూడ జాబిల్లి వచ్చింది..

ఆమె: ఎల్లువయ్యే ఈడు.. ఏడెక్కిపోయే వాడు..

ఎన్నడు వస్తాడో?? ఏమిస్తాడో??

ఎన్నడు వస్తాడో?? ఏమిస్తాడో??

## చరణం 2:

అతడు: మల్లెజాజి మత్తు జల్లేవేళ.. పిల్లగాలి జోల పాడే వేళ..

ఆమె: వానే వాగై వరదై పొంగే వేళ.. నేనే నీపై వలపై సాగేవేళ..

అతడు: కన్నులు కొడుతుంటే ఎన్నెల పుట్టాలా..

ఆమె: పుట్టిన ఎన్నెల్లో పుటకలు కాగాలా..

పగలే ఎన్నెల గుమ్మ చీక టి గవ్వలాడాలా!!

ఆమె: సందెపొద్దులకాడ సంపంగి నవ్వింది..

అందగాడికి తోడు చలిగాలి రమ్మంది..

అతడు: మబ్బు పట్టే కళ్ళు, తబ్బిబ్బులయ్యే ఒళ్ళు..

ఎవ్వరికిస్తుందో?? ఏమవుతుందో??

ఎవ్వరికిస్తుందో?? ఏమవుతుందో??

అతడు: సందెపొద్దులకాడ సంపంగి నవ్వింది..

ఆమె: అందగాడికి తోడు చలిగాలి రమ్మంది..